

# ఆత్మీయులు

గురుదేవశరి

అరగంటలో నేను నా వాళ్ళను చూస్తాను. నా వాళ్ళు అన్న భావన నన్ను తన్మయుణ్ణి చేసింది.

కిటికీలో నుంచి బయటకు చూశాను. గోదావరి గట్టువెంట బస్సు వేగంగా పరుగెడుతోంది. ఆ బస్సుకు తెలుసు కాబోలు నా వాళ్ళను చూడడానికి నేను పడే ఆరాటం.

ముప్పయి సంవత్సరాల తరువాత నా సొంత ఊరికి, సొంత ఇంటికి వెళుతున్నాను... ఈ ముప్పయి సంవత్సరాలు ఎంత వేగంగా గడిచిపోయాయో తలుచుకుంటేనే ఆశ్చర్యంగా అనిపిస్తుంది.

నాన్నగారు నన్ను గుర్తుపడతారా...?

బహుశా గుర్తు పట్టకపోవచ్చు. అసలు నేను నాన్నను గుర్తు పట్టగలనా? నాన్నను గుర్తుకు తెచ్చుకోవడానికి ప్రయత్నించాను....

నాకు ఆరేళ్ళు ఉన్నప్పుడు చూసిందే. ఇప్పుడు నాకు ముప్పయి ఆరేళ్ళు. నా చిన్నప్పటి నాన్నే గుర్తుకు వస్తున్నాడు. సన్నగా, చిన్న మీసాలు, మెత్తగా మాట్లాడే నాన్నే నాకు గుర్తు. ఇప్పటికి ఎంత మారిపోయి ఉంటాడో....

నాకు చిన్నప్పుడు నాన్నంటే చాలా ఇష్టం.

ముఖ్యంగా ఆదివారం పట్నానికి వెళ్ళిన నాన్న కోసం నేను, అన్నయ్య, తమ్ముడు, చెల్లాయి ఎదురుచూసే వాళ్ళం. పట్నం నుంచి నాన్న మా కోసం మిఠాయిలు తెచ్చేవాడు. అటువంటి తీపి ఆదివారాలు చిన్నప్పుడు బోలెడు. ఆదివారాల్లో నాన్న కోసం ఎదురుచూసిన దృశ్యాలు ఇప్పటికీ నా కళ్ళముందు సజీవంగానే ఉన్నాయి.

ముఖ్యంగా చెల్లి వసంత కోసం నాన్న పాలకోవా తెచ్చేవాడు. ఆ పాలకోవా నాకూ ఇష్టమే కాని చెల్లి కోసం త్యాగం చేసేవాడిని. వసంత పెద్దదైపోయి ఉంటుంది. దానికి మూడేళ్ళు ఉన్నప్పుడు నేను వెళ్ళాను.

వసంత కోసం నేను, కోమలి షాపింగ్ చేసి కొన్న పట్టుచీరనివ్వాలి. కోమలి మేనత్త కోసం చాలా షాపులు తిరిగి మంచి చీర సెలెక్టు చేసింది.

వసంతను మా సత్యంకే ఇచ్చి చేశారంట.

చిన్నప్పుడు నేను సత్యం బావా మంచి స్నేహితులం.

సత్యంకు, అన్నయ్య తిరుపతికి పడేది కాదు. ఎప్పుడూ కొట్టుకునేవాళ్ళు. నేను అన్నయ్యనే సపోర్టు చేసేవాడిని. ఎందుకంటే అన్నయ్య నన్ను కొడతాడన్న భయంతో.

అన్నయ్య చేతిలో చాలాసార్లు దెబ్బలు తిన్నాను. వాడికి కోపం ఎక్కువ. ముక్కోపి. మా తాతయ్య కూడా అంతేనట. అమ్మ అంటుండేది "వీడు మా నాన్న. మళ్ళీ నా కడుపున పుట్టాడు" అని.

అన్నయ్య చేతిలో తిన్న దెబ్బలు గుర్తుకు వచ్చి నా మనసు తెలియని అనుభూతికి లోనయింది. బహుశా అవి మా మధ్య వున్న అనురాగానికి చిహ్నాలు అయి ఉంటాయి. అంతే అయి ఉంటుంది... చిన్నప్పుడు అన్నదమ్ములు పడిన గొడవలు మరిచిపోలేని జ్ఞాపకాలే. గొడవ లేకపోతే ఆ జ్ఞాపకాలే ఉండవు. ప్రతి తమ్ముడికి అన్న ఇచ్చే బహుమానాలు అవేనోయ్.

చల్లని గాలి కిటికీలో నుంచి వచ్చి నా చెంపలను తాకి వెళ్ళింది. హాయిగా అనిపించింది అమ్మ పెట్టే ముద్దులా!

అమ్మ గుర్తుకువస్తూనే నా కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. అమ్మ చనిపోయిందట. అమ్మను చివరి చూపు చూసే భాగ్యం కూడా ఈ జన్మకు లేకుండా పోయింది.



## క్రేజ్

అంత్రామాలీ అందాలను అవలీలగా ఆరబోసి బాలీవుడ్ ప్రేక్షకులను తనవైపుకి తిప్పుకోవడంలో సక్సెస్ అయింది. అంత్రామాలీకి బాలీవుడ్‌లో ఉన్న క్రేజ్ చూస్తే ఎవరికైనా ఆశ్చర్యం కలుగకమానదు. ఇదంతా ఎక్స్‌పోజింగ్ చెయ్యడం వల్లనే వచ్చిందటే అంత్రామాలీ ఒప్పుకోదు. దీనికి కారణం ప్రేక్షకులు బిపాసా కంటే అంత్రామాలీపై ఎక్కువ క్రేజ్ చూపించ డమే. దీన్ని బట్టి చూస్తే అంత్రామాలీ ఒంపుసొంపులే కాకుండా, యాక్టింగ్ కూడా ప్రేక్షకులను ముగ్ధులను చేశాయని తెలుస్తోంది.

చాలాసార్లు అనుకునేవాణ్ణి! ఎందుకమ్మా నన్ను నీ నుంచి దూరం చేశావు అని.

నా వాళ్ళకు దూరమై పదేళ్ళు వాళ్ళ గురించే ఆలోచించేవాణ్ణి. కానీ, సంవత్సరాలు గడిచేకొద్దీ నిదానంగా అందరినీ మర్చిపోయాను.

నాకు ఇంకా గుర్తుందా రోజు. నా జీవితంలో మరిచిపోలేని రోజు జమీందారు మాధవయ్య నన్ను దత్తత తీసుకున్న రోజు!

జమీందారు ఇల్లు మా ఇంటి ఎదురు ఇల్లే.

నేను చిన్నప్పుడు ఎప్పుడూ ఆ ఇంట్లోనే ఆడుకునేవాణ్ణి. పెద్దగా చాలా గదులు ఉండేవి. మా వీధిలోని పిల్లలంతా ఆ ఇంట్లోనే ఆడుకునే వాళ్ళు.

పిల్లలు లేని జమీందారు దంపతులు నన్ను దత్తత తీసుకోవాలనుకుంటున్నారు అని తెలిసి నాకు చాలా ఆనందం వేసింది. లక్ష్మి అత్తను అమ్మ అని పిలవవచ్చని, అంత పెద్ద ఇల్లు నాదే అని నా స్నేహితులకు చెప్పవచ్చు అని...!

నా దత్తత స్వీకారం ఓ పెళ్ళిలా ఘనంగా జరిపారు జమీందారు దంపతులు మాధవయ్య, లక్ష్మిలు.

పేరుకు జమీందారు దత్తత తీసుకున్నా నేను ఎప్పుడూ మా ఇంట్లోనే ఉండేవాడిని. తమ్ముడు చెల్లాయిలతో ఆడుకుంటూ అమ్మ గోరుముద్దలు తినిపిస్తూ చెప్పే ఆవు-పులి కథ వింటూ నిద్రపోయేవాడిని. ఉదయం లేచేసరికి జమీందారు ఇంట్లో ఉండేవాడిని. నేను నిద్రపోయాక జమీందారు ఇంటికి తెచ్చి పడుకోబెట్టేది జమీందారు భార్య లక్ష్మి.

లక్ష్మి అమ్మకు, నాకు గోరుముద్దలు తినిపించాలని, నాతో ఆడుకోవాలని ఇష్టం కానీ, నాకు అమ్మ చెప్పే కథలంటే ఇష్టం. అందుకే అమ్మవద్దకే ఎప్పుడూ వెళ్ళేవాడిని.

లక్ష్మి అమ్మకు దగ్గర కావాలని నన్ను మా వూరికి చాలా దూరంలో ఉండే పట్నానికి తీసుకువెళ్ళారు.

ఆరోజు నాకు ఇంకా గుర్తే. నేను దూరం అవుతున్నానని అమ్మ కన్నీళ్ళు పెట్టుకుంది. తమ్ముడు, చెల్లాయి బిక్కమొహం వేశారు. అన్నయ్య తిరుపతి మా బండి వెంట కొద్ది దూరం పరుగెడుతూ వచ్చాడు.

మా వాళ్ళకు దూరమైన తరువాత లక్ష్మి అమ్మకు బాగా దగ్గరయ్యాను. నాకు ఇక్కడ ఇద్దరు చెల్లెళ్ళు పుట్టారు. నేను వాళ్ళింట్లో అడుగు పెట్టినందుకే తనకు కడుపు పండి నాకు ఇద్దరు చెల్లెళ్ళు పుట్టారని ఎప్పుడూ అంటుండేది అమ్మ.

నాకు పదిహేనేళ్ళు ఉన్నప్పుడు మాధవయ్య నాన్న గుండెపోటుతో మరణించారు. తరువాత నాకు బాధ్యతలు పెరిగాయి. నాన్న వదిలివెళ్ళిన వ్యాపారం, చెల్లెళ్ళ పెళ్ళిళ్ళు, నా పెళ్ళి, ఈ లోపల అమ్మ చనిపోవడం వరుసగా జరిగిపోయాయి. కాలం నన్ను మా వాళ్ళ జ్ఞాపకాలకు దూరం చేసింది.

అమ్మ చనిపోయిన తర్వాత గాని నాకు మా అమ్మ గుర్తుకు రాలేదు. అమ్మను చూడాలని ముప్పయి సంవత్సరాల తర్వాత గాని బలంగా అనిపించింది. మా అన్నయ్య తిరుపతి ఆఫీస్ ఫోన్ నెంబర్ దొరకడంతో అన్నయ్యతో మాట్లాడాను.

అన్నయ్యతో మాట్లాడుతుంటే నాకు తెలియని ఉద్వేగానికి గురయ్యాను. అమ్మ చనిపోయి పదేళ్ళు అయింది అని తెలిసి బాధపడ్డాను. వసంతను సత్యంకు ఇచ్చి చేశారని, చాలా విషయాలు చెప్పాడు అన్నయ్య. నా వాళ్ళను చూడాలని, ఇన్ని రోజులు దూరం చేసుకున్న ఆత్మీయుల అనురాగాన్ని పొందాలని బయలుదేరాను.

బస్సు మా ఊరి బస్టాండులో ఆగింది. నా చిన్నప్పుడు మా వూరికి బస్టాండు లేదు. వేపచెట్టు పక్క గ్రౌండ్‌లో బస్సులు ఆగేవి. చాలా మారిపోయింది మా ఊరు.

మా ఇంటికి దారి నాకు ఇంకా గుర్తే. చిన్నగా ఇంటివైపు దారితీశాను. ఎంతో మారింది మా వూరు. మట్టిమిద్దెల స్థానంలో కాంక్రీట్ ఇళ్ళు వెలిశాయి. మట్టి రోడ్డు బదులు తారురోడ్డు ఉంది. జనాలను గుర్తుపట్టాలని ప్రయత్నించాను. కానీ ఎవరినీ గుర్తుపట్టలేకపోయాను.

మా వీధి మలుపు వద్ద ఒక్క క్షణం ఆగాను. చిన్నప్పుడు ఈ వీధిలోనే ఆడుకుంటూ చిందులు వేసింది. కోతికొమ్మచ్చి ఆట ఆడిన చింతచెట్టు నా జ్ఞాపకాలను మోస్తున్నట్లు

## తెలివితేటలు అమోఘం

రాణీముఖర్జీకి తన కెరీర్‌ను ఎలా ఇంప్రూవ్ చేసుకోవాలో తెలిసినంతగా మరే ఇతర హీరోయిన్‌కు తెలియదని బాలీవుడ్ భోగట్టా. అలాగే మిగతా హీరోయిన్ల రోల్స్‌ను తన ఖాతాలో వేసుకోవడంలో రాణీముఖర్జీది అందవేసిన చెయ్యి. మొదట గోవిందా, తరువాత సల్మాన్‌ఖాన్‌ల ద్వారా సినిమాల్లో ఛాన్స్‌లను ఇతర హీరోయిన్లకు పోకుండా రాబట్టుకుంది. ఇప్పుడు కొత్తగా వివేక్ ఒబెరాయ్ పాపులారిటీని క్యాష్ చేసుకుంటోంది. ఇలాంటి పనులు రాణీముఖర్జీకి వెన్నతో పెట్టిన విద్య అని బాలీవుడ్ కితాబు. ఏదిఏమైనా రాణ తెలివి తేటలు అమోఘం.



అనిపించింది. వెళ్ళి చింతచెట్టును తాకాను. బాగున్నావా అని పలకరించినట్లు చల్లని గాలి వీచింది.

ఎంత విచిత్రం! ముప్పై సంవత్సరాల క్రితం వదిలి వెళ్ళినా చిన్ననాటి జ్ఞాపకాలు ఇక్కడ సజీవంగా ఉన్నట్లు అనిపించింది. జ్ఞాపకాలు నన్ను ఆరేళ్ళ పసివాడిని చేశాయి.

మా వీధి చాలా మారిపోయింది. మా ఇంటి కోసం నా కళ్ళు వెదికాయి. చిన్నప్పుడు నేను పెరిగిన ఇంటి జాడలు ఆ వీధిలోనే లేవు. జమీందారు ఇల్లు మాత్రం అలానే ఉంది. ఆ ఇంటికెదురుగానే మా ఇల్లు... పెంకుటిల్లు ఉండాలి. కానీ పెంకుటిల్లు స్థానంలో మంచి కాంక్రీట్ ఇల్లు ఉంది. బహుశా కొత్తగా కట్టినట్లు కనబడుతోంది.

ఫోన్‌లో అన్నయ్య ఇల్లు అదే అన్నాడు. అంటే ఇప్పుడు పెంకుటిల్లు బదులు మంచి ఇల్లు కట్టినట్లున్నారు. ఖచ్చితంగా ఆ ఇల్లే అయి ఉంటుందని ఆ ఇంటిలోకి అడుగు పెట్టాను.

కుర్చీలో పుస్తకం చదువుతూ ఓ వ్యక్తి కూర్చుని ఉన్నాడు. నేను గడప వద్దే నిలుచుండిపోయాను. నేను వచ్చినట్లు గమనించి ఆ వ్యక్తి తల పైకెత్తి చూశాడు.

ఆ వ్యక్తిని చూడగానే గుర్తుపట్టాను. అతను నా అన్నయ్య. తిరుపతి అన్నయ్య రూపురేఖలు నేను ఇప్పటికీ మర్చిపోలేను, చిన్నప్పటిలాగే ఉన్నాడు.

"అన్నయ్యా! నేను గోపాలంను..." ఆవేశం అణుచుకోలేక ఆనందంగా అన్నాను.

"గోపాలం! ఒరేయ్... ఎంత మారిపోయావురా!" అంటూ దగ్గరకు వచ్చి కౌగిలించుకున్నాడు. నా కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. పరిసరాలు మసగ్గా మారాయి. ముప్పై సంవత్సరాల తరువాత ఇద్దరు అన్నదమ్ములు కలుసుకున్న సందర్భంలోని భావాలకు నా మనస్సు ఉక్కిరిబిక్కిరి అయింది.

ఓ స్త్రీ లోపలి నుంచి హాల్లోకి వచ్చింది. ఆమెను నాకు పరిచయం చేస్తూ "ఈమేరా మీ వదిన సీత. 'సీతా! నే చెప్పలేదూ! నా తమ్ముడు గోపాలం ఫోన్ చేశాడని! వీడే ముప్పయి సంవత్సరాల తర్వాత కలిశాం'. ఆనందంగా మాట్లాడుతున్నాడు అన్నయ్య.

నా చెయ్యి పట్టుకుని లోపలికి తీసుకెళ్ళాడు. హాల్‌లో అమ్మ ఫొటోకు దండ వేసి ఉంది. ఓ చిన్న దీపం లాంటి బల్బుతో పాటు. అమ్మ ఫొటో ముందు నిలుచున్నాను. ఆ ఫొటో నేను వెళ్ళిన తరువాత తీసింది అయి ఉంటుంది. కొద్దిగా మారింది అమ్మ. నాకు కథలు చెబుతూ గోరుముద్దలు తినిపించిన అమ్మ.

చిన్ననాటి అమ్మను గుర్తు తెచ్చుకోవడానికి ప్రయత్నించాను. చిన్నగా కళ్ళు మూసుకుని అమ్మను ఊహించాను. బహుశా కళ్ళల్లో దాగున్న కన్నీరు కాబోలు కనురెప్పలు మూసుకోగానే కంట్లో స్థానం లేనట్లు నా చెక్కిలిపైకి జారాయి.

"అమ్మ పోయి పదేండ్లు అయిందిరా, నాన్నను చూద్దువుగాని" అంటూ నన్ను నాన్నగారి గదిలోకి తీసుకెళ్ళాడు. నాన్నగారు మంచంలో పడుకుని ఉన్నారు.

"నాన్నా! గోపాలం వచ్చాడు" తిరుపతి అన్న చెప్పిన మాటలకు లేచి పక్కనున్న కళ్ళజోడు పెట్టుకుని చూశాడు. బహుశా నన్ను గుర్తుపట్టినట్లు లేదు.

"నాన్నా! నేను మీ గోపాలాన్ని" అంటూ నాన్నగారి కాళ్లకు నమస్కరించాను.

నా భుజాలు తట్టి లేపి, చిన్నగా తలూపి "కాస్త దృష్టి తగ్గింది. గుర్తుపట్టలేకపోయాను. బాగున్నావా? రా... మీ అమ్మ ఉండుంటే నిన్ను ఇలా చూసి ఎంతగా సంతోషించేదో? బతికున్నప్పుడు ఎప్పుడూ నిన్నే తలుచుకునేది" అంటూ మంచంమీద కూర్చోబెట్టాడు.

అన్నయ్య పక్కనే ఉన్న కుర్చీలో కూర్చున్నాడు. మా వదిన గ్లాసుతో మంచినీళ్ళు తెచ్చి నా చేతికి అందించింది.

"తమ్ముడు వేణు, చెల్లాయి వసంత ఎలా ఉన్నారు? నేను వస్తున్నట్లు చెప్పలేదా?" అన్నయ్యను ప్రశ్నించాను.

"చెప్పానురా! వేణు పక్క ఊర్లోనే టీచర్‌గా చేస్తున్నాడు. వసంత మన ఊరిలోనే ఉంటోంది. సత్యం ఈ ఊర్లోనే రైస్‌మిల్లు పెట్టాడు. వస్తారు. నేను కబురు చేస్తానుగానీ, పెళ్ళయిందా? పిల్లలెంత మంది?..." నా క్షేమ సమాచారాలు అడిగాడు అన్నయ్య తిరుపతి.

"పెళ్ళయి పదేళ్ళు దాటింది. ఒక్కతే కూతురు కోమలి" అన్నయ్యకు సమాధానం చెప్పాను.

"వాళ్ళనూ తీసుకురావలసింది..." వదిన అంది.

"తీసుకురావాలనే అనుకున్నాను కానీ, కోమలికి పరీక్షలు. పైగా అక్కడ ఎవరూ లేకపోతే వ్యాపారం కూడా కష్టమే. అందుకే తీసుకురాలేదు" సంజాయిషీ ఇచ్చాను.


అన్నయ్యకు ముగ్గురు పిల్లలు. వాళ్ళకు నన్ను పరిచయం చేశాడు. నాన్న, అన్నయ్యలతో మాట్లాడుతుంటే సమయమే తెలియలేదు.

ఈ లోపల వసంత, సత్యం వారి పిల్లలతో వచ్చారు. వసంత చాలా మారింది. సత్యం నన్ను గట్టిగా కౌగిలించుకుని "అసలు జీవితంలో నిన్ను కలుస్తాననుకోలేదు" అంటూ ఆత్మీయత చూపాడు.

వేణు భార్యతో వచ్చాడు... చిన్నప్పటి నుంచి వాడు మారలేదు. చాలా నెమ్మదస్తుడు నాన్నగారిలాగే.

అందరిని కలిసిన ఆనందాన్ని ఆత్మీయులతో పంచుకోవడం చాలా బాగుంది. అందరికీ నేను తెచ్చిన బహుమతులను ఇచ్చాను. కోమలి మేనత్తకు పంపిన చీర. అన్నకు తెచ్చిన గొలుసు, వేణు, సత్యంలకు తెచ్చిన వాచీలు, పిల్లలకు తెచ్చిన స్వీట్లు....

అందరం కలిసి భోజనం చేశాము. జీవితంలో



## వనితా లోకం

# ఆడవాళ్ళూ మీకు జోహార్లు

కాకాని కమల

## స్త్రీ తలుచుకుంటే....

స్త్రీలు తల్చుకుని ఏదన్నా ఒక విషయంలో ఉద్యమిస్తే వాళ్ళకి జయాలే కాని అపజయం లేదు. ఈ విషయం ఇప్పటికి చాలాసార్లు రుజువు చేశారు. అయితే ఈసారి మద్రాసు కళాశాల స్త్రీలు వారి కంటే కొంచెం ముందుకి అడుగు వేశారు.

ప్రతి ఇంట రాట్నం-ఏకు ఉండాలని, చెరఖా తిరగాలని గాంధీవాదాల అభిమతం. ఖద్దరే కట్టాలి అనేవారు. కాని ఎవరూ ఆ నియమాన్ని పాటించలేదు. కారణం చేనేత వస్త్రాలు ఖరీదు ఎక్కువే. పైగా అవి తొందరగా నలిగిపోతాయి. ఖచ్చితంగా గంజి ఇస్త్రీ కావాలి. లేకపోతే ఆ బట్టలు ధరించినా వాటి సొగసు కనిపించదు. ఇప్పుడు అంత వేగం. ఈ స్పీడ్ యుగంలో నిత్యం అంత హైరానా పడాలంటే కష్టం. సింథటిక్ వస్త్రాలు అయితే ఇస్త్రీ, గంజి అవసరం లేదు. కొద్దిగా సబ్బుపొడిలో నానపెట్టి ఉతికి ఆరేస్తే చాలు. ఫ్యాషన్‌గా ఉంటాయి. చాలా కంఫర్ట్‌గా ఉంటాయి. పైగా చేనేత వస్త్రాల కంటే చౌక ధర. ఇవన్నీ మిల్లులమీద తయారవుతాయి. కాని చేనేత వస్త్రాలు మగ్గాల మీద మానవశక్తితో తయారు అవుతాయి. తయారీకి ఎక్కువ సమయం పడుతుంది. ధర ఎక్కువే. అందుకే



వీటిపై చాలా మందికి మోజు తగ్గింది. కాని చేనేత వస్త్రాల తయారీ ఒక గొప్ప ప్రాచీన కళ. ఆ వస్త్రాలు నేసే కళాకారుల ప్రతిభ దేశ విదేశాల్లో కూడా గొప్ప గుర్తింపు పొందింది. తొమ్మిది గజాల చీరని నేతగాడు చిన్న అగ్గిపెట్టెలో పెట్టి రాణికి బహూకరించిన ఉదంతం మనకి తెలుసు. అయితే నేడు చేనేత వస్త్ర నేతగాళ్ళకి తిండి లేదు. వారు తయారు చేసిన వస్త్రాలకు గిరాకీ కూడా లేదు. ఆ వృత్తి కళాకారుల్ని ప్రోత్సహించే నిమిత్తం ఈ మధ్య మద్రాసు కాలేజీలో స్త్రీలు అందరూ చేనేత చీరలు కొనుగోలు చేశారట! వారంలో ఒక రోజు తప్పనిసరిగా చేనేత చీర కడతామని శపథం చేశారట. ఈ శపథం అన్ని మహిళా కళాశాలల స్త్రీలు చేస్తే చేనేత కళాకారుడి పంట పండినట్టే. మన కళాకారుల ప్రతిభ మనమే గుర్తించి ప్రోత్సహించక పోతే ఇంకా ఎవరు ప్రోత్సహిస్తారు? 'ఖాది' పరిశ్రమ అభివృద్ధికి నడుంకట్టిన మహిళలకి జోహార్లు చెప్పకపోతే నేరం అవుతుంది. మరి 'ఖ' అంటే కదిరి 'ది' అంటే దినమట. 'స్వదేశీ' చేనేత వస్త్రాల మోజు పెరగాలి విదేశీ వస్త్రాల మోజు తరగాలి' అని నినదిద్దామా?

జై తెలుగు మహిళ!

జై ఖాది పరిశ్రమ!!

❀

ఏదో సాధించినట్లుగా గర్వంగా అనిపించింది. వదిన చేతి వంట అద్భుతం. ఆ విషయమే చెబితే ఆనందపడింది.

సాయంత్రం వరకూ పిచ్చాపాటి మాటలు మాట్లాడుకున్నాము. సత్యంతో కలిసి ఊరు చూడడానికి బయటకు వెళ్ళాము. చిన్నప్పుడు నేను వెళ్ళిన బడి, ఆంజనేయస్వామి గుడి అన్నీ చూశాను.

తిన్నగా వెళ్ళి గోదావరి గట్టున కూర్చున్నాము. మేము చిన్నప్పుడు ఆడిన ఆటలు, మునసబు తోటలో దొంగతనం, గోదావరిలో అన్నయ్య, వాడి స్నేహితులు ఈత కొడుతుంటే ఒడ్డున మేము వేసిన గెంతులు అన్నీ గుర్తు తెచ్చుకున్నాము.

మాటల సందర్భంలో సత్యం చెప్పాడు. మా నాన్నగారి బంధువులలోని వ్యక్తి చనిపోతే కొంత ఆస్తి కలిసొచ్చిందని, ఆర్థికంగా మావాళ్ళు మంచి స్థితిలోకి వచ్చారని.

నా చిన్నప్పటి ఇల్లు చూడాలన్న ఆశ నెరవేరకపోయినా, నా వాళ్ళు మంచి స్థితిలో ఉన్నారని ఆనందం వేసింది.

బాగా చీకటి పడింది. ఇద్దరం గోదావరి ఒడ్డు నుంచి లేచి ఇంటిదారి పట్టాము. మధ్యలో సత్యం తనకు చిన్న పనుందని ఇంటికి వెళ్ళి రేపు కలుస్తానంటూ వెళ్ళాడు.

నాకు తెలిసి ఇంత అద్భుతమైన రోజు నా జీవితంలో ఇంతవరకూ రాలేదు. ఈ రోజును నా జీవితంలో మరువలేను. ఆత్మీయుల అభిమానం, ఆదరణ నన్ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.

చిన్నగా ఇంటికి వెళ్ళాను. తలుపు దగ్గరగా వేసి ఉంది. తలుపు తడదామన్న నాకు లోపలి నుంచి మాటలు వినిపించి ఆగిపోయాను.

అన్నయ్య తిరుపతి మాట్లాడుతున్నాడు. "గోపాలం ఇన్ని రోజులకు మనను వెతుక్కుంటూ వచ్చాడంటే బహుశా డబ్బు కోసమే అయి ఉంటుంది".

"అవునురా అన్నయ్యా! మనం బాగా మంచి స్థితిలో ఉన్నాం అని తెలిసి ఆస్తిలో వాటా కోసమే వచ్చి ఉంటాడు..." వసంత మాటలు నా గుండెను తాకాయి.

"నేను ముందే ఊహించాను. తిరుపతి అన్నయ్య గోపాలం ఫోన్ చేశాడు అని చెప్పగానే. లాయర్‌ని కలిశాను. ఆస్తిలో గోపాలంకు ఏదైనా వాటా ఇవ్వవలసి వస్తుందా అని. లాయర్ అటువంటి అవకాశమే లేదన్నాడు. ఏదైనా సాయం చెయ్యమని గోపాలం అడుగుతాడేమో... గోపాలం. పంటలు సరిగ్గా పండటం లేదని చెప్పు" తిరుపతి అన్నయ్యకు సలహా ఇచ్చాడు వేణు.

ఆ మాటలు వింటున్న నాకు కళ్ళు తిరుగుతున్నట్లు అనిపించింది.నా వాళ్ళు అని ఆశగా వచ్చిన నాకు నిరాశను మిగిల్చారు. ముప్పయి సంవత్సరాల తరువాత నా వాళ్ళు అంటూ వచ్చిన నన్ను అవకాశవాదిగా చూస్తున్నారు.

నామీద వారికి ప్రేమ లేదు, అభిమానం లేదు. నేను వస్తున్నాను అని తెలిసి వీళ్ళు సంతోష పడలేదా? మరి ఇంతవరకు వీరు చూపిన ప్రేమ నటనా? నా మీద నాకే జాలివేసింది. నా కంటి నుంచి కన్నీరు రాలేదు. ఉదయం నుంచి ఆనందభాష్పాలు రాల్చి రాల్చి కాబోలు....

ఇంట్లోకి అడుగు వెయ్యాలనిపించడం లేదు. నేను అక్కడి నుండి చిన్నగా బస్టాండువైపు నడిచాను. కారణం, ఎదుటివారి ప్రేమ నటన అయినా మనకు ఆ నటన తెలియనంత వరకూ పర్వాలేదు. కానీ వాళ్ళు నటిస్తున్నారు అని తెలిసిన తరువాత ఆ ప్రేమ మీద అసహ్యం వేస్తోంది.

❀